నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

ఉప్పల్: హబ్సిగూడ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రామిరెడ్డి తెలిపారు. 11 కేవీ రవీంద్రనగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా వీధి నంబర్–8లో ఉదయం 11 గంటల నుంచి 12.30 వరకు జేఎస్‌ఎస్ కాలనీ, ఎస్‌ఎస్ నగర్, మహేశ్వరి నగర్, రవీంద్రనగర్ తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు హైకోర్టు కాలనీ, బ్యాంక్ కాలనీ, హెచ్‌ఎంటీ నగర్ రోడ్డు నంబర్–2 నుంచి 12 వరకు, బాపూజీ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

విద్యుత్ మరమ్మతుల కారణంగా..

బోడుప్పల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా 11 కేవీ సూర్యహిల్స్ ఫీడర్ పరిధిలో బుధవారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వినయ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు నార్త్ బాలాజీహిల్స్, రాజశేఖర్ కాలనీ, సూర్యహిల్స్, నవోదయ కాలనీ, హేమానగర్, న్యూహేమానగర్, న్యూరాంనగర్ కాలనీలో సరఫరా ఉండదన్నారు. 11కేవీ హేమానగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి 4.30 గంటల వరకు వాసవి నగర్, మల్లయ్య నగర్, రెడ్డీస్ కాలనీ, సప్తగిరి హిల్స్ కాలనీ, తిరుమల మెడోస్, హేమానగర్, గాయత్రి హిల్స్ కాలనీల్లో కరెంటు ఉండదని తెలిపారు.

మచ్చబొల్లారం,
తిరుమలగిరి సబ్‌స్టేషన్ పరిధిలో..

అల్వాల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా మచ్చబొల్లారం, తిరుమలగిరి సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ అధికారులు తెలిపారు. మచ్చబొల్లారం సబ్‌స్టేషన్ 11 ఏఆర్‌కే హోమ్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 11 వరకు ఏఆర్‌కే హోమ్స్, రుక్మిణి ఎన్‌క్లేవ్, సుందరమ్మ కాలనీ, శాంతినికేతన్ ఎన్‌క్లేవ్, రైల్వే కాలనీలో విద్యుత్ సరఫరా ఉండదని, మధ్యాహ్నం 12 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకు సూర్యనగర్, అల్వాల్ ప్రధాన రహదారి, అల్వాల్‌లో విద్యుత్ సరఫరా ఉండదని, అదేవిధంగా తిరుమలగిరి సబ్‌స్టేషన్ 11కేవీ ఆఫీసర్స్ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4:30 వరకు ఆశా ఆఫీసర్స్, ఆఫీసర్స్ కాలనీ, ఎన్‌వీ.ఆఫీసర్స్ కాలనీ, గాంధీనగర్, హరిజన బస్తీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

సైనిక్‌పురి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో..

కాప్రా: విద్యుత్ మరమ్మతులు, విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపుతో బుధవారం సైనిక్‌పురి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోనున్నట్లు ఏఈ నరేందర్ తెలిపారు. 11కేవీ విజయపురి ఫీడర్ పరిధిలో ఉదయం 9 నుంచి ఉదయం 10.30 గంటల వరకు విజయపురి, రుక్మిణీపురి, అయోధ్య నగర్, సైనిక్‌పురి ఈ సెక్టర్, ఏఎస్‌రావునగర్ మెయిన్‌రోడ్, పాలోమి హాస్పిటల్స్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. 11కేవీ సైనిక్‌పురి ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సైనిక్‌పురి, వాయుపురి, సైనిక్‌పురి ఎక్స్ రోడ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనున్నట్లు ఏఈ తెలిపారు.

ఆర్‌కేనగర్ ఫీడర్ పరిధిలో..

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్ సబ్‌స్టేషన్ 11 కేవీ ఆర్‌కే నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మరమ్మతులు కొనసాగుతాయని ఆర్‌కేనగర్, చాణుక్యపురి కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. 11 కేవీ కృపానంద్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు మరమ్మతుల కారణంగా ఆనంద్‌బాగ్ వెస్ట్, ఏడీఆర్ ఆస్పత్రి ఏరియా కృపానంద్ అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

గౌతంనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

గౌతంనగర్: గౌతంనగర్ సబ్‌స్టేషన్ విద్యుత్ మరమ్మతుల కారణంగా 11కేవీ భవానీనగర్, 11కేవీ ఎంకేనగర్ ఫీడర్ల పరిధిలో బుధవారం ఉదయం 10 నుంచి 11:30 వరకు మల్లిఖార్జునగర్, గౌతంనగర్, దయానంద్‌నగర్, హనుమాన్‌పేట పార్ట్, సాయినగర్, భవానీనగర్, మధుసూదన్‌నగర్, సంతోష్‌నగర్, గీతనగర్, సంజయ్‌నగర్ పార్ట్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ ఉమా తెలిపారు.

మల్లాపూర్ డివిజన్ పరిధిలో..

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్‌నగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు అశోక్‌నగర్, రామాలయం, హెచ్‌సీఎల్ గేట్, నెహ్రూనగర్ కాలనీలో విద్యుత్ సరాఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ తెలిపారు. అదేవిధంగా అన్నపూర్ణ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శ్రీనివాస్‌నగర్, మై పల్వర్‌గ్రాండ్, పార్క్, అపార్ట్‌మెంట్స్, జనప్రియ టౌన్‌షిప్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

నాచారంలో..

నాచారం శాంతి గార్డెన్ ఫీడర్, సాయిబాబా ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 నుంచి 12 గంటల వరకు, విద్యుత్ అంతరాయం ఉంటుందని నాచారం ఏఈ నాగరాజు తెలిపారు. 11 కేవీ రాంరెడ్డినగర్, సూరనా ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

మహిళకు చేయూత

- బడి ప్రారంభం రోజే విద్యార్థులకు దుస్తుల పంపిణీ
- విద్యార్థులకు సరిపడా క్లాత్ పంపిణీ చేసిన టెస్కో
- మహిళా సంఘాల సభ్యులకే దుస్తులు కుట్టే బాధ్యత
- టైలరింగ్ చార్జీ రూ.100కు పెంచాలని వినతి


యూనిఫాం కుట్టు కేంద్రాలను పర్యవేక్షిస్తున్న డీఆర్‌డీఏ సాంబశివరావు

సాక్షి, మేడ్చల్ జిల్లా: మహిళలు ఆర్థిక సాధికారత పొందేలా ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి సర్కారు బడుల్లోని విద్యార్థులకు యూనిఫాం కుట్టే బాధ్యతను పొదుపు మహిళా సంఘాలకు అప్పగించింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులకు సర్కారు ఉచితంగా దుస్తులను పంపిణీ చేస్తోంది. అయితే.. వాటిని కుట్టే బాధ్యతలను మహిళా సభ్యులకు అప్పగించడంపై ఆయా సంఘాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

503 మంది మహిళలకు ఉపాధి..

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని 507 ప్రభుత్వ పాఠశాలల్లో 89,565 విద్యార్థులు చదువుతుండగా, ఇందులో బాలురు 44,184 మంది బాలికలు 45,381 మంది ఉన్నారు. వీరికి ప్రభుత్వం ఉచితంగా ప్రతి సంవత్సరం యూనిఫాంలను అందిస్తోంది. జిల్లాలో ఇప్పటికే విద్యార్థుల యూనిఫాం(దుస్తుల)కు అవసరమైన క్లాత్‌ను(వస్త్రాన్ని) ప్రభుత్వం కొనుగోలు చేయగా, టెస్కో ద్వారా మహిళా సంఘాలకు సరఫరా చేశారు. జిల్లాలో విద్యార్థులకు సరిపడా క్లాత్ 1,81,719 మీటర్లు 144 మహిళా సంఘాల్లో టైలర్ పనిచేసే వారిగా గుర్తించి 503 మంది మహిళా సభ్యులకు అందజేశారు. ఇందుకోసం డీఆర్‌డీఏ 16 కుట్టు సెంటర్లను ఏర్పాటు చేసింది. ఈ కుట్టు కేంద్రాల ద్వారా పని వేగవంతంగా జరిగేలా నిరంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి(డీఆర్‌డీఏ) సాంబశివరావు పర్యవేక్షిస్తున్నారు.

విద్యాసంవత్సరం ప్రారంభంలోనే..

విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి విద్యార్థులకు ఉచిత దుస్తులు అందించడానికి ప్రణాళిక రూపొందించిన డీఆర్‌డీఏ విద్యార్థుల దుస్తులను మహిళలు సత్వరమే కుట్టేలా సెంటర్లను మానిటరింగ్ చేసేందుకు డీపీఎం, ఏపీఎంలను నియమించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మహిళలకు ఉపాధి లభించడంతో పాటు విద్యార్థులకు పాఠశాలలు తెరిచే నాటికి యూనిఫాంలు అందనున్నాయి. గతంలో విద్యార్థులకు అందించే దుస్తులు కుట్టే పనులను స్థానిక కాంట్రాక్టర్లకు అప్పగిస్తే.. పాఠశాలలు పునఃప్రారంభమై 4–5 నెలలు గడిచే వరకు కూడా యూనిఫాంలు అందించే వారు కాదు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ జాప్యానికి చెక్ పెట్టడంతో పాటు స్థానిక మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో దుస్తులు కుట్టే పనిని మహిళలకు అప్పగించడం పట్ల సంతోషం వెల్లడిస్తున్న మహిళా సంఘాలు ఒక జత యూనిఫాంకు ఇచ్చే టైలరింగ్(కుట్టు) చార్జీ పెంచాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఒక జతకిచ్చే టైలరింగ్ చార్జీ రూ.50 సరిపోదని, రూ.100కు పెంచాలని పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, ప్రభుత్వ నిర్ణయం విజయవంతమైతే వసతి గృహాల విద్యార్థులకు కూడా యూనిఫాంలు కుట్టే బాధ్యతలను కూడా మహిళా సంఘాలకు అప్పగించే అవకాశం ఉన్నట్లు సంక్షేమ శాఖలు పేర్కొంటున్నాయి.

> **పాఠశాల ప్రారంభం రోజే ఇస్తాం**
>
> జిల్లాలోని 507 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల ప్రారంభం రోజే ఒక జత యూనిఫాం అందిస్తాం. ఇప్పటికే మహిళా సంఘాలకు అప్పగించిన సభ్యులు పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల కొలతలు తీసుకుని పూర్తి చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చిన యూనిఫాం క్లాత్ విద్యార్థుల సంఖ్య ఆధారంగా పంపిణీ చేశాం. కుట్టు పని కూడా ప్రారంభమైంది.
>
> – ఐ.విజయకుమారి, డీఈఓ, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా

డ్రెస్ డిజైన్ ఇలా..

ఒకటి నుంచి మూడో తరగతి వరకు బాలికలకు ప్రాక్‌తో కూడిన యూనిఫాం, 4, 5వ తరగతుల బాలికలకు స్కర్ట్. ఆరు నుంచి 10వ తరగతి చదువుతున్న బాలికలకు పంజాబీ డ్రెస్‌తో పాటు వాస్కోటును ఆకర్షణీయంగా డిజైన్ చేశారు. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు చదువుతున్న బాలురకు రెడ్, యాష్ కలర్ చెక్స్ ప్రింటింగ్ షర్ట్, మెరూన్ కలర్ నిక్కర్, 8 నుంచి 10వ తరగతి చదువుతున్న బాలురకు షర్ట్, ప్యాంటు అందించనున్నారు.

ఒక జతకు సన్నద్ధం

ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలల ప్రారంభం రోజే విద్యార్థులకు ఒక యూనిఫాం(ఒక జత దుస్తులు) అందించేందుకు జిల్లా విద్యాశాఖ కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. ఈ నేపథ్యంలోనే ముందస్తుగా డీఆర్డీఏ ఎంపిక చేసిన మహిళా సంఘాల సభ్యులు విద్యార్థుల దుస్తుల కొలతల సేకరణ పూర్తి చేయడంతో పాటు కుట్టడం కూడా ప్రారంభించారు.

నేడు పలు ప్రాంతాల్లో నీటి సరఫరా బంద్


ఉప్పల్ సూర్యానగర్ కాలనీలో కొనసాగుతున్న పైప్‌లైన్ పనులు

ఉప్పల్: ఉప్పల్ జలమండలి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పైప్‌లైన్ పనులు కొనసాగుతున్నందున తాగునీటి సరఫరాకు అంతరాయం ఉంటుందని ఉప్పల్ మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. సూర్యానగర్ కాలనీ, రాజీనగర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, నాగోల్ మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో నీటి పైప్‌లైన్ లీకేజీ మరమ్మతుల వల్ల రెండు రోజులుగా నీటి సరఫరా చేయలేకపోయామని బుధవారం సాయంత్రం వరకు నీటి సప్‌లైని పునరుద్ధరిస్తామని తెలిపారు.

ఐదో రోజు బీరప్ప ఆలయంలో పూజలు


ప్రత్యేక పూజలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

మల్లాపూర్: బీరప్ప స్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవంలో భాగంగా ఐదో రోజు మంగళవారం ఒగ్గు పూజారులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలకు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ హాజరై పూజలు నిర్వహించారు. ఒగ్గు కళాకారులచే రేణుకా ఎల్లమ్మ దేవీ, కంసుని ఒగ్గు కథను చెప్పారు. కార్యక్రమంలో ఫౌండర్ బెల్లం గట్టయ్య, అధ్యక్షులు బెల్ల బక్కయ్య, దేవాలయం చైర్మన్ హమాలీ శ్రీను, ప్రధాన కార్యదర్శి చౌదరిపల్లి పర్వతాలు, వైస్ చైర్మన్ సీతాల వీరస్వామి, బొద్దు నాగమల్లయ్య, సంయుక్త కార్యదర్శి వస్పరి శ్రీనివాస్, భూమండ్ల శ్రీశైలం, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో ప్రతిభ చాటిన విద్యార్థులు


కరాటే పోటీల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులు

బోడుప్పల్: గోవా యూనివర్సల్ 369 షోటోకాన్ కరాటే సంస్థ నిర్వహించిన గోవా మెగా కప్ ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్‌షిప్‌లో బోడుప్పల్‌కు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ కాయ్ ఫౌండర్, డైరెక్టర్ మాస్టర్ నగేష్ మాట్లాడుతూ బోడుప్పల్‌కు చెందిన 19 మంది విద్యార్థులు కటాస్, స్పారింగ్ విభాగాల్లో ప్రతిభ కనబర్చి గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారన్నారు. వారిలో యశస్విని, సాయి ప్రియ, ప్రియాంక, సహస్ర తేజు, హర్షిని, భవన్‌కుమార్, ఉజ్వల, అదితునందన్, సంజన, తేజస్వి, ప్రణవి, సహస్రాచ్, భువన తేజ, భానుప్రకాశ్, కార్తీక్, యశ్వంత్, రాము గోల్డ్ మెడల్స్ సాధించినట్లు వెల్లడించారు. రిత్విక్, గౌతమ్ సిల్వర్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు. ఆర్‌ఎస్‌ఎస్ కాయ్ ఫౌండర్ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, కరాటే లేడీ కోచ్ లావణ్య మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

దేశానికి రాజీవ్ గాంధీ సేవలు భేష్


అల్వాల్‌లో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


హెచ్‌బీకాలనీలో నివాళులర్పిస్తున్న మందముల పరమేశ్వర్‌రెడ్డి తదితరులు


మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

అల్వాల్: భారతరత్న, దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని మంగళవారం అల్వాల్‌లోని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పాత నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్, కాంగ్రెస్ ఏ–బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్‌రెడ్డి, చంద్రశేఖర్, అప్సర్, యాదగిరి, కృష్ణగౌడ్, సురేందర్‌రెడ్డి, భాస్కర్, శివకుమార్, సూర్యకిరణ్, రాజసింహారెడ్డి, నాగేశ్వర్‌రావు, బలవంతరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రఘునాథ్, సంజీవ్‌కుమార్, సాయికుమార్, బాల్‌రెడ్డి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐటీ ఆద్యుడు రాజీవ్ గాంధీ

రామంతాపూర్: దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని రామంతాపూర్ ప్రధాన రహదారిలో గల రాజీవ్ విగ్రహానికి మంగళవారం కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు వివిధ డివిజన్ల అధ్యక్షుడితో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళా, ఎన్‌ఎస్‌యూఐ యూత్‌కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

నాచారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

మల్లాపూర్: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం నాచారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి రాజీవ్ గాంధీ అందించిన సేవలను కొనియాడారు. కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

మైనంపల్లి క్యాంపు కార్యాలయం వద్ద..

మల్కాజిగిరి: రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఆనంద్‌బాగ్‌లోని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు క్యాంపు కార్యాలయం వద్ద రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద పార్టీ నాయకులు నివాళులర్పించారు. నాయకులు వెంకటేష్‌యాదవ్, జీఎన్వీ సతీష్ కుమార్, ఆనంద్, పార్థసారథి, కన్న, రాజు, ఆజాం, శంకర్‌రావు, ఫరీద్ పాల్గొన్నారు.

రాజీవ్ సేవలు మరువలేనివి

కుషాయిగూడ: దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. హెచ్‌బీకాలనీలో మంగళవారం రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన హాజరై రాజీవ్ విగ్రహానికి నివాళులర్పించారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు పోలేపాక అంజయ్య, నేతలు రాఘవరెడ్డి, సీతారాంరెడ్డి, శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్‌గౌడ్, సురేష్ పాల్గొన్నారు.


నాచారంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు


రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఉదయ్‌కుమార్‌కు డాక్టరేట్



మల్లాపూర్: నాచారం డివిజన్ కార్తికేయనగర్‌కు చెందిన మీసాల ఉదయ్ కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డీ డాక్టరేట్‌ను మంగళవారం ఓయూ వీసీ ప్రొ.రవీందర్, శాతవాహన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ మల్లేషం చేతులమీదుగా అందుకున్నారు. ఓయూ తెలుగు శాఖ రిటైర్డు ప్రొఫెసర్ వెలుదండ నిత్యానందరావు పర్యవేక్షణలో పెద్దింటి అశోక్‌కుమార్ నవలలు సమగ్ర సాహిత్యం అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ప్రొఫెసర్లు, అధ్యాపకులు, మల్లేల నర్సింగ్‌రావు అభినందించారు.

రాష్ట్ర మాదిగ సంఘాల మహాకూటమి నాయకులకు సత్కారం


మహాకూటమి నాయకులతో టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ మోహన్

హబ్సిగూడ: తెలంగాణ రాష్ట్ర మాదిగ సంఘాల మహాకూటమి నాయకులకు మంగళవారం హబ్సిగూడలోని సుప్రభాత్ హోటల్‌లో టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్, లోక్‌సభ ఎస్సీ సెల్ ఇన్‌చార్జి హెచ్‌ఆర్ మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం హెచ్‌ఆర్ మోహన్ మాట్లాడుతూ లోకసభ ఎన్నికల్లో మాదిగ సంఘాల మహా కుటమి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇచ్చి వారి గెలుపునకు కీలక పాత్ర పోషించినందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక కూటమి అధ్యక్షులు పోకల కిరణ్ మాదిగ, అగ్రప్ప, తెలంగాణ అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు ఏర్పుల శ్రీహరి, సంగీతం రాజలింగ, ప్రొఫెసర్ తిరుపతి, మల్లన్న, చైతన్య, శివరాజ్ మాదిగ పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి



కుషాయిగూడ: డ్రైనేజీ సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కార్పొరేటర్ ప్రభుదాస్ అధికారులకు సూచించారు. మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ ఎన్‌టీఆర్‌నగర్ కాలనీలో తరచూ డ్రైనేజీ సమస్య తలెత్తుతుండటంతో పడుతున్న ఇబ్బందులను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. అధికారులతో మాట్లాడిన కార్పొరేటర్ మంగళవారం కాలనీని సందర్శించి సమస్యను అధికారులకు వివరించి మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట వాటర్ వర్క్స్ మేనేజర్ వేణుగోపాల్‌తో పాటుగా స్థానికులు ఉన్నారు.

భూగర్భ జలాలు పెరిగేలా..

- పలు కాలనీల్లోని పార్కుల్లో పైలెట్ ప్రాజెక్టుగా..
- ఇంకుడు గుంతల కార్యక్రమానికి శ్రీకారం



హబ్సిగూడ కాకతీయనగర్ పార్కు వద్ద ఇంకుడు గుంతలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు, చిత్రంలో స్థానిక అసోసియేషన్ల ప్రతినిధులు

ఉప్పల్: మహానగరంలో అడుగంటుతున్న భూగర్భ జలాల సంరక్షణ బాధ్యత ప్రతి కాలనీ అసోసియేషన్, గేటెడ్ కమ్యూనిటీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులపై ఉందని యూబీడీ అనుబంధ కమిషనర్ డా.సునంద రాణి అన్నారు. నగరంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయాయని, తిరిగి వాటిని రీచార్జ్ చేసేందుకు జీహెచ్‌ఎంసీ విభాగంతో గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్తాధ్వర్యంలో అమృత్ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నగరంలో విశాలమైన ఐదు పార్కులను ఎంచుకున్నట్లు తెలిపారు. ఎల్‌బీనగర్ జోన్, ఉప్పల్ సర్కిల్ పరిధిలోని కాకతీయనగర్ పార్కు, సైనిక్‌పురిలోని ఈ– సెక్టార్ పార్కుల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఇంకుడు గుంతల అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం హబ్సిగూడలోని కాకతీయనగర్ పార్కులో కాలనీవాసులు, అసోసియేషన్ ప్రతినిధులకు ప్రాజెక్ట్ వివరాలపై అవగాహన కల్పించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా మొదటగా వరద నీరు వచ్చి చేరే ప్రాంతాన్ని, కాలనీలోని నీరంతా ఒకే దగ్గరకు చేరుకునే ప్రాంతంలో దాదాపుగా 100 నుంచి 120 ఫీట్ల వరకు బోర్‌వెల్ తవ్వుతామని తెలిపారు. దాని ద్వారా వరద నీరు, వర్షపు నీరు భూమిలోకి వెళ్లే విధంగా చేస్తామన్నారు. ఈ ప్రక్రియ వల్ల భూమి పొరల్లోకి నీరు వెళ్లి భూగర్భ జలాల మట్టం పెరిగే అవకాశం ఉందని వారు వివరించారు. కార్యక్రమంలో ది రెయిన్ వాటర్ ప్రాజెక్టు బృందం అధిపతి కల్పన, ఎల్‌బీనగర్ జోన్ డిప్యూటీ డైరెక్టర్ ఎం.చంద్రశేఖర్‌రావు, ఎన్‌ఐయూఏ అధికారి అనిరుధ్, సర్కిల్ మేనేజర్ నరసింహారావు, జీహెచ్‌ఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి జయంత్యుత్సవం


జయగిరి లక్ష్మీనర్సింహస్వామి

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జయగిరి లక్ష్మీనర్సింహ స్వామి జయంతి మహోత్సవాలను మంగళవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. స్వామికి పంచామృత అభిషేకం, అంకురార్పణ, విశ్వక్షేన పూజలు నిర్వహించారు. బుధవారం లక్ష్మీనర్సింహస్వామి కల్యాణోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం పల్లకిసేవ నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రమాదేవి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

జెరుసలేం ప్రేయర్ ఫెలోషిప్‌లో ప్రార్థనలు



మల్లాపూర్: మల్లాపూర్ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మంగళవారం జెరుసలేం ప్రేయర్ పెలోషిప్‌లో పాస్టర్లు అంతా కలిసి దేశం, రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని కోరుతూ ప్రార్థనలు చేశారు. దేశం, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు పాస్టర్లు తెలిపారు. అధ్యక్షుడు ఎస్.తిమోతి, కార్యదర్శి సురేష్ పాల్, కోశాధికారి సామ్యూల్, రంగారావు, గిద్యోను ప్రసాద్, ఆదం రాజు పాస్టర్లు తదితరులు ఉన్నారు.